ప్రజాశక్తి

Vol. 2, no. 59

(Mar. 4, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 59

(Mar. 4, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 | 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 4–3–47 మంగళవారం [సంచిక 59

తెభాగా ఉద్యమంలో రైతులపై కాల్పులు

6 గురి మరణం: వారిలో ఒక స్త్రీ

జల్పాయిగురి, మార్చి 2

నియూరామ్‌ఘాట్ అనే గ్రామంవద్ద పోలీసులు రైతాంగం మీద తుపాకులు కాల్చారనీ, 6 గురు రైతులు మరణించారనీ, వారిలో ఒక స్త్రీ కూడా వున్నదని తెలుస్తూంది. తెభాగా వుద్యమ సందర్భంలో కాల్పులు జరిగాయనేగాని వివరాలు తెలియలేదు. ఈ సందర్భంలో 11 ఠాణాల్లో 144 సెక్షన్ ప్రకటించబడింది.

జాతీయ స్వ[illegible] బొంబాయిలో [illegible]

అఖిలభారత ప్రజానాట్యమండలి [illegible] మూడింటిని (కాశ్మీర్ పోరాటం, [illegible] తిరుగుబాటు, మతకలహాలు) [illegible] బొంబాయి ప్రభుత్వం నిషేధించింది.

పంజాబ్ మంత్రివర్గం రాజీనామానిచ్చింది

లీగుకు అవకాశమివ్వాలని ఉద్దేశం

పార్టీలపోటీలు పెంచాలనే అట్లీ ప్రకటన ఫలితం

ఖిజర్ హయత్ ఖాన్ ప్రకటన

లాహోరు, మార్చి 3

పంజాబు ప్రధాని సర్ ఖిజర్‌హయ్యత్ ఖాన్ తివానా తన మంత్రివర్గం రాజీనామాను గవర్నరుకు అందజేశాడు. రాజీనామానిస్తూ హయత్‌ఖాన్ ఇలా ప్రకటించాడు:

"బ్రిటిష్ ప్రకటనతో, రాష్ట్రంలోని పార్టీలు వాస్తవ పరిస్థితులను ఎదుర్కొని, దేశసమస్యలను పరిష్కరించవలసినసమయం వచ్చింది. లీగు సభ్యులులేని కొయలిషన్ ప్రభుత్వాన్ని యిదేవిధంగా సాగిస్తూవస్తే ఇరుమతాలమధ్య సమాధానానికి విఘ్నం ఏర్పడవచ్చును.

"రాజ్యాంగ సమస్య వేరుప్రాముఖ్యతకు వచ్చింది. ముస్లిములు పక్షంగా ఈసమస్యను పరిష్కరించే బాధ్యత ముస్లిం మెజారిటీ పార్టీకి సంక్రమించింది. ఇది నేటివరకు అనుసరిస్తూవచ్చిన విధానానికి అనుగుణమైనదే.

[illegible] సమయంలో కొయలిషన్ ప్రభుత్వాన్ని నేను ఏర్పరచినప్పుడు అన్ని మతాలవారుకలిసి రాష్ట్రపాలన సాగించడం మంచిదని భావించాను. ఇక రాజ్యాంగ సమస్య విషయంలో నేను ముస్లిం వాంఛలను ఎప్పుడూ బలపరుస్తూ వస్తున్నట్లు స్పష్టపరిచాను. కొయలిషన్‌లోని పార్టీలు ఎవరిష్టం వచ్చిన దృక్పథాన్ని వారు అనుసరించవచ్చును. ఈ కొయలిషన్ మూలంగా మత సమస్య పరిష్కారం మరింత తరమవుతుందని ఆశించాను.

మతవిభేదాలు తగ్గలేదు

"కాని మతవిభేదం అనాడున్నట్లే నేటికీ ఉందని ఒప్పుకోక తప్పదు. ఇప్పటికైనా కొయలిషన్ ప్రభుత్వం నడిపి ఉండవచ్చును. కాని, బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన రాష్ట్ర రాజ్యాంగ సమస్యలకున్న హద్దులను తొలగించివేసింది.

"బ్రిటిష్ ప్రభుత్వం పంజాబు రాష్ట్రప్రభుత్వానికే అధికారం అప్పగించడం అవసరమనుకొన్నట్లయితే, అన్నిపార్టీలు ఒకపాలనా పద్ధతిని ఏర్పాటుచేసి స్వతంత్రాధికారాన్ని పరిగ్రహించే స్థితిలో ఉండాలి."

ఇలాంటి సమయంలో ముస్లిం మెజారిటీ పార్టీ అయిన లీగుకు అవకాశ మివ్వాలని హయత్‌ఖాన్ ఇలా అన్నాడు:

"కాబట్టి నేను నా మంత్రివర్గం రాజీనామాను గవర్నరుకు ఇచ్చాను. నేను, నా ముస్లింమంత్రులు ముస్లిం స్వయంనిర్ణయ వాంఛను బలపరుస్తుంటామని వేరే చెప్ప నవసరంలేదు. మత సామరస్యానికి పాటుబడతానని వేరే చెప్పనవసరంలేదు."

లీగు మంత్రివర్గం ఏర్పడుతుంది

లాహోరు, మార్చి 3

పంజాబ్ లీగు అసెంబ్లీ పార్టీనాయకుడు మందాత్‌ఖాన్ (పూర్వం మందాతు నవాబు)ను గవర్నర్ ఆహ్వానించాడు. మందాత్‌ఖాన్ గవర్నరుతో సంప్రతించిన తర్వాత విలేఖరులతో ఇలా అన్నాడు:

"నేను మంత్రివర్గం ఏర్పరుస్తానని గవర్నరుకు తెలియజేశాను. నా మంత్రివర్గంలోని వారిజాబితాను తర్వాత అందజేస్తాను."

కాంగ్రెస్‌పార్టీ సంప్రతింపులు

కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుడు ఈ పరిస్థితిని కాంగ్రెస్ వర్కింగుకమిటీ నాయకులకు తంతిద్వారా తెలిపాడు. కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరిగింది. చర్చలు సాగుతున్నవి.

అసెంబ్లీ పాంథిక్ (సిక్కు)పార్టీ నాయకుడు సర్దార్ స్వర్ణసింగు, కాంగ్రెసుపార్టీ నాయకుడు బదార్ గవర్నరుతో సంప్రతించారు.

హయత్‌ఖాన్ రాజీనామా విచ్చినందుకు జిన్నా సంతోషాన్ని వెలిబుచ్చాడు.

బడ్జెట్ సమావేశం వాయిదా

పంజాబు అసెంబ్లీ బడ్జెట్ సమావేశం నేడు చర్చసాగించకనే వాయిదాపడింది. ఒక యూనియనిస్టు పార్లమెంటరీ కార్యదర్శి (మియాదగర్) లీగులో చేరాడు.

బ్రిటిష్‌పాచిక పారుతున్నది

పంజాబులో సంవత్సరంక్రిందట యూనియనిస్టులు, కాంగ్రెస్, అకాలీలుకలిసి ఈ కొయలిషన్ ప్రభుత్వాన్ని ఏర్పరచారు. అప్పుడు ముస్లింలీగు, కాంగ్రెస్ కలిసి కొయలిషన్ ఏర్పరచాలన్న ప్రయత్నం విఫలమయింది.

మొన్నటి పంజాబులీగు నడిపిన ఉద్యమంకూడ, ఎలాగైనా లీగుప్రభుత్వం ఏర్పరచడానికి ఒత్తిడి తెచ్చేందుకేనని సూచనలు వచ్చాయి.

బ్రిటిష్ ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రానికి అధికారం అప్పగిస్తామని చేసిన విచ్చిన్నకర ప్రకటనతో ఆ సూచనలకొక స్వరూపం వచ్చింది.

లీగు ప్రభుత్వాలిప్పుడు కేవలం బెంగాలు, సింధు రాష్ట్రాలలో మాత్రమే ఉన్నవి. పంజాబునుకూడ చేర్చుకోవాలని లీగు నాయకులు చాలరోజులుగా ప్రయత్నిస్తూ వచ్చారు. ఇప్పుడు లీగు నాయకులకూ, బ్రిటిష్ తోపాటుకుంటూవచ్చిన హయ్యత్‌ఖానుకూ ఏదో సమాధానం కుదిరిందని స్పష్టంగానే కనబడుతూంది.

బ్రిటిష్ ప్రకటన పార్టీలమధ్య విభేదాలు మరింత పెంచడానికే పనికివస్తుందనేందుకు ఇదొక ప్రత్యక్ష నిదర్శనం. పార్టీల పెనుగులాట మరింత బలపడి, బ్రిటిష్ పెత్తనానికి కావలసినంత అవకాశం ఏర్పరచుకోవడమే అట్లీ ప్రకటనలోని అంతర్యం. అంతేగాని భారతదేశాన్ని విడిచివెళ్ళడం కానేకాదని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

నేడు పంజాబులోని పార్టీలబలం

(1) ముస్లింలీగు 80; (2) కాంగ్రెస్ 50; (3) అకాలీసిక్కులు 23; (4) యూనియనిస్టులు 22—మొత్తం 175.

సింధు స్వతంత్రరాజ్యాంగం

జిన్నాకు సింధు మంత్రి లేఖ

కరాచీ, మార్చి 2

జనాబ్ జిన్నాకు సింధు విద్యామంత్రి పీర్ ఇల్లాహిబక్ష్ ఒక లేఖ వ్రాస్తూ ఇలా సూచించాడు:

"1938 జూన్ నాటికి అధికారాన్ని భారతీయులకు అప్పగిస్తామని బ్రిటన్ ప్రకటించింది. ఇప్పుడు సింధును సర్వ స్వతంత్ర రాజ్యంగా ఏర్పరచే కొత్తరాజ్యాంగచట్టాన్ని నిర్మించాలని సూచిస్తున్నాను.

"మిగ్గత ముస్లింరాష్ట్రాలకుకూడ రాజ్యాంగ చట్టాలను తయారుచేసేందుకు ప్రత్యేక కమిటీలను నియమించాలని కోరుతున్నాను."

ప్రజావాంఛకు జలాం[illegible]

రాజ్యాంగసభకు, సంస్థాన ప్రతిని[illegible]

సగంవంతు ఎన్నిక - మిగతావి నామి[illegible]

కాంగ్రెస్-సంస్థానాధిపతులకు రాజీ[illegible]

న్యూఢిల్లీ, మార్చి 2

రాజ్యాంగ నిర్మాణసభ కార్యదర్శి, నరేంద్రమండలి కార్యదర్శి ఈ క్రింది సంయుక్త ప్రకటనను చేశారు:

"రాజ్యాంగ నిర్మాణసభ నియమించిన సంస్థానాల తీర్మానసంఘమూ, నరేంద్రమండలి నియమించిన రాయబారసంఘమూ కలిసి జరిపిన చర్చలు ఈరోజు ముగిశాయి. సంస్థానాలకు స్థానాలను ప్రత్యేకించే విషయంలో కార్యదర్శులు మాధిరి[illegible] అంగీకరించాము: అవసర[illegible] చిన్న మార్పులను చేసే[illegible] పార్టీలకు అధికారమిచ్చాము.

"రాజ్యాంగసభకు వచ్చే [illegible] విధులలో మొటికి యాభై మంది [illegible] కాకుండా, సంస్థానశాసన సభలలో[illegible] కొనబడిన సభ్యులే ఎన్నుకొ[illegible] సభలు లేనిచోట్ల మిగత సభ[illegible] వాలి. సంస్థానాల శాసనసభ[illegible] సభ్యత్వంలో సగానికిపైగా ఎన్ను[illegible] సభ్యులుండేట్టు సంస్థానాధిపతులు [illegible] త్నించాలి. అని ఈకమిటీలు [illegible] కరించాయి.

వివరాల పూర్తికి మరొక[illegible]

"పైన చెప్పిన మార్పులను [illegible] లను పరిశీలించి సలహా [illegible] క్రింది కమిటీని నియమించాము.

(1) డాక్టర్ పట్టాభి, (2) సర్. [illegible] స్వామి అయ్యంగార్, (3) సర్. [illegible] కృష్ణమాచారి, (4) సర్. [illegible] (5) సర్ బి. యన్. రావు, (6) [illegible] మకబూల్ మహ్మద్ (7) [illegible] అయ్యంగార్.

"సంస్థాన రాయబారకమిటీ [illegible] లను ఆమోదించడంకోసం త్వరలో [illegible] మండలి సాధారణ సమావేశంముందు [illegible] తుంది."

సంస్థానాధిపతుల [illegible]

పైనిర్ణయాలను సంస్థానాధిపతుల సలహా సంఘమూ, స్థాయిసంఘమూ [illegible] సాధారణ సమావేశం ఏప్రిల్ మొదటి [illegible] వారంలో జరుగుతుంది.

సంస్థానప్రజామండలి కోరిక[illegible]

కాంగ్రెస్ వదిలివేసింది

సంస్థాన ప్రజాకోటికి ప్రతినిధిగా [illegible] చేస్తున్న సంస్థాన ప్రజా మహాసభ [illegible] నియమించిన ఉపసంఘాలు స్పష్టంగా [illegible] నిర్ణయాలను పూర్వమే ప్రకటించింది.

రాజ్యాంగ నిర్మాణ సభలో [illegible] సంస్థాన ప్రతినిధులందరిని ప్రజలే ఎన్ను[illegible] వాలని స్పష్టపరిచింది. కాంగ్రెసునాయ[illegible] అలా ఎన్నో ప్రకటనలు కూడా [illegible].

ఈనాడు ఇలా రాజీపడ్డారం[illegible] ప్రజల కోరికలను గాలికి వదలి[illegible] సంస్థానాలలో వున్న శాసనసభలు [illegible] మాత్రమైనవి. ఓటింగు హక్కు [illegible] మందికో ఉండింది. అవి [illegible] ఓటింగుతో ఎన్నుకొనబడిన సభ్యులు[illegible] తక్కువగా ఉంటారు. ఆ శాసనసభ[illegible] రాజాగారు నియమించినవారే [illegible] అలాంటి సభ ద్వారా ప్రతినిధులను ఎన్ను[illegible] కోవడమే అసలు ప్రజాస్వామి[illegible] తిలోదకాలివ్వడమవుతుంది.

పైగా వచ్చే ప్రతినిధులలో సగంమం[illegible] మాత్రమేఎన్నుకొనబడాలని, మిగతాసగం[illegible] బ్రిటిష్ తొత్తులయిన నిరంకుశ ప్రభు[illegible] నియమించవచ్చునని అంగీకరించడం[illegible] "స్వతంత్ర రిపబ్లిక్" రాజ్యాంగాన్ని [illegible] సదాస్నతుక్కులయిన ప్రతినిధులతో [illegible] నిర్మించడం సాధ్యంకాదు.

ప్రజలమాటే మరిచారు

'ప్రజారక్షణ' బిల్లు సమర్థించే కాంగ్రెస్‌వాదులకు కామ్రేడ్ పిల్లలమర్రి హెచ్చరిక

మదరాసు అసెంబ్లీలో ఆర్డినెన్సు బిల్లుపైచర్చ

మద్రాస్, మార్చి 1

నేడు 'ప్రజారక్షణ' బిల్లును సెలెక్టుకమిటీకి పంపించాలంటూఒకతీర్మానాన్ని ప్రధాని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బిల్లుపైచర్చజరిగేప్పుడు సభ్యులు తెలిపేదావాలు నేరుడిటెన్షన్‌లోను, కేసులలోను వున్న 216 మందికి న్యాయం జరగకుండా చేసేటందుకు అవకాశం కలిగిస్తాయిగనక బిల్లును ప్రవేశపెట్టకూడదని కమ్యూనిస్టుసభ్యుడు కామ్రేడ్ పి. వెంకటేశ్వర్లు అభ్యంతరం చెప్పారు. స్పీకరు అభ్యంతరాన్ని త్రోసివేశారు.

ప్రకాశంగారు బిల్లును ప్రవేశపెడుతూ ఆర్డినెన్సులో కొద్ది మార్పులుచేసి, బిల్లుగా ప్రవేశపెడుతున్నామన్నారు. ఇంగ్లీసువాళ్ళ పద్ధతిలో ఒక సలహా సంఘాన్ని కూడా వేశామన్నారు. డిటెన్యూలకు నేరారోపణ పత్రాలనివ్వడం ప్రభుత్వ బాధ్యగా చేశామన్నాడు.

హమీద్‌ఖాన్ బిల్లును సెలెక్టుకమిటీకిపంపే తీర్మానానికి సవరణను పెడుతూ, "బిల్లు అనవసరము, ప్రమాదకరము, దురుద్దేశపూర్వకము" అని ఖండించాడు. పౌరహక్కులను హరిస్తూందనీ, స్వాతంత్ర్య కాముకుడెవ్వడూ అటువంటి బిల్లును చట్టపుస్తకాలలో వుండడాన్ని సహించలేడనీ చెప్పాడు.

ప్రజాభిప్రాయం ఇంత వ్యతిరేకంగా ఉన్న బిల్లును ప్రజామంత్రులు ఎందుకు చేయాలో అర్థంకాలేదని చిన్న ఖిజార్ వ్యతిరేకించారు.

సీతాసాహెబ్ ఇంతవరకున్న చట్టాలే చాలుననీ, బిల్లు అనవసరమనీ అన్నారు. సామాన్య పోలీసులకు గూడ అపరిమితాధికారాలు బిల్లువలన సంక్రమిస్తున్నాయనీ, రాజకీయ పార్టీల హక్కులకు అత్యంతరం చెప్పే అవకాశం ప్రభుత్వానికిస్తూందనీచెప్పి ఆరోపాలు సవరిస్తే బిల్లు తనకిష్టమే నన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన పాటిగాకూడా నేటి ప్రభుత్వం శాంతిని నెలకొల్పలేకపోయిందనీ, ఏదు అసమర్థతను అంగీకరించి ప్రభుత్వంనుండి తప్పుకోడం మంచిదనీ వి. శేఖర్ అన్నారు.

బిల్లు పౌరహక్కులను మూలచ్ఛేదం చేస్తూందని మజీద్ ఖండించారు.

కాంగ్రెస్‌లోవున్న 'ముఠాలే' దేశంలోని కల్లోలాలకి కారణం అని అబ్దుల్ సలామ్, ప్రధానమంత్రి పార్టీలో గౌరవ - ప్రవర్తనగలవారే లేకపోవడం (స్పీకరు ఒత్తిడివలన ఈ మాటను ఉపసంహరించుకున్నారు) ఈ కల్లోలాలకు కారణం అని అన్వార్ సాహెబ్‌గారు కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీలోగల విభేదాలను వెక్కిరించారు.

రజాఖాన్ బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లులోని ప్రెస్ సెన్సార్‌షిప్ అధికారాలు పత్రికలకు తాళం వేయించేటట్లున్నాయని ఖండించారు.

కామ్రేడ్ పిల్లలమర్రి ఖండన

కామ్రేడ్ పిల్లలమర్రి ఈవిధంగా బిల్లును ఖండించారు:

"ఆర్డినెన్సులో పెద్దమార్పులు లేకుండానే బిల్లురూపంలో తెచ్చారు. మార్పుల్లా సలహాకమిటీని వెయ్యడం ఒక్కటేనని, ఈ కమిటీని వేసేదెవరు? ట్రిబ్యునల్ నే ఎందుకు వేయరాదు? ఈ బిల్లు కేవలం మిరాశీదారుల, పెట్టుబడిదారుల స్వప్రయోజనాలను రక్షించేటందుకే చేయబడుతూంది. ప్రజల ఆర్థిక కష్టాలను తొలగించే ప్రజావుద్యమాలను విచ్ఛిన్నం చేస్తుంది. దీనిని బలపరుస్తూన్న కాంగ్రెసువాదులు ప్రజాక్షేమాన్ని గుర్తించడం లేదు. ప్రజాభిప్రాయం తెలుసుకొనేటందుకు ఈ బిల్లును ఎందుకు బయటపెట్టరు? విచారణ లేకుండా వ్యక్తులను నిర్బంధించడం ప్రజాతంత్ర విరుద్ధం. నేడు మలబారులో పోలీసు రాజ్యమేగాని కాంగ్రెస్ రాజ్యం లేదు. మలబార్ స్పెషల్ పోలీసుల దురంతాలను గురించి ఎన్నో విషయాలు బయటపడ్డా, నిజం తెలుసుకొనేటందుకు విచారణ ఎందుకు చేయరు? పోలీసు దురంతాలను బయటపెట్టినందుకు కమ్యూనిస్టు పత్రికలపై 'విషేధాలు' పెడుతున్నారు. పోలీసు దుశ్చర్యలు బయటపెట్టడం తప్పా? ప్రజాక్షేమంకొరకు పనిచేస్తూన్న కమ్యూనిస్టుల, కార్మిక నాయకుల పౌరహక్కులను హరించడానికే ఈ బిల్లు చేస్తున్నారు." (మిగతా 4వ పేజీలో)

జూట్ మిల్లు లాకౌటు సమాప్తి

35 రోజులుగా జరిగిన కార్మిక పోరాటానికి విజయం

గుంటూరు, ఫిబ్రవరి 27

నేటికి 35 రోజుల నుండి సాగుతున్న గుంటూరు జూట్‌మిల్లు లాకౌట్ నేటితో ముగిసింది. యజమానులు ఈ క్రింది కోర్కెలను అంగీకరించి 800 మంది కార్మికులను పనిలోకి తీసుకోవటకు అంగీకరించారు. కార్మికులంతా సోమవారం నుంచి పనిలో ప్రవేశించు టకు యీరోజు వుదయం సమావేశమయిన కార్మికుల కార్యనిర్వాహకవర్గం నిర్ణయించింది. యూనియన్ కోరినడిమాండ్లు అన్నియూ వేరువేరు గాను, లాకౌట్ రోజుల జీతం, బోనసు మొదలయిన ముఖ్యమయిన కోర్కెలు యజమానులు అంగీకరించలేదని, ప్రభుత్వం ద్వారా అవి అంగీకరింపబడేలా చేయాలని యూనియన్ కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

కార్మికులను లొంగదీసి సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని యజమానులు అదిరింపులు, బెదిరింపులు, ఒత్తిడులు, పోలీసు నిర్బంధాలు, లాకౌట్ కూలీల తేవడం, చివరకు దౌర్జన్యం కూడా ప్రయోగించారు. కాని కార్మికుల ఐక్యత, ఐక్య పోరాటం ముందు అన్నీ విఫలమయినాయి. ప్రభుత్వంకూడా పట్టనట్లు యజమానులకే వరోక్షంగా సాయం చేసింది. మెమొరాండము, టెలిగ్రాములు పంపినను లేబర్ కమీషనరు మాట్లాడనే లేదు. చివరకు సౌఖ్యం కలిగించుకొన్న కార్మికులు ఒక ప్రక్క కార్మికుల కోర్కెలు న్యాయమయినవని ఒప్పుకుంటూనే చివరకు యజమానులకే వంతపాడారు.

యజమానులు అంగీకరించిన కోర్కెలు

(1) కార్మికులందరికి పర్మనెంటుగా పరిగణించుట. ప్రతి కార్మికునికి పర్మనెంటు టిక్కెట్టు యిచ్చుట.

(2) అదనపు పనికి రెట్టింపు కూలిచ్చుట.

(3) కంట్రాక్టు కూలీలకు కరువు భత్యం 0-8-0 యిచ్చుట. (రోజుకు) (రోగరకు 0-4-6 మాత్రం యిస్తున్నారు.

(4) పురుష కార్మికులకు రోజుకు 0-1-0 చొప్పునను, స్త్రీ కార్మికులకు, రు 0-1-6 చొప్పునను కూలి పెంచుట.

(5) వీవింగ్ షెడ్‌షిఫ్టులకు కొంత మినహాయింపు.

(6) అర్హత గల కార్మికులందరికి అక్టు ప్రకారం 18 రోజుల క్యాజువల్ లీవు యిచ్చుట.

(7) అయిల్‌మన్, బెల్టుమన్లకు దుస్తులు వస్త్రాలు చేయుట.

(8) ఫ్యాక్టరీ అక్టు అమలు జరుపుట.

(9) ష్పిన్నింగు సర్దార్‌కు 2-0-0 ల యింక్రిమెంటు యిచ్చుట.

బొంబాయి ఆదర్శం

మోటారు ట్రాన్సుపోర్టు జాతీయం చేయబడింది

బెజవాడ, మార్చి 2

రాష్ట్ర ఫ్యాక్టరీ కార్మిక ప్రతినిధుల సమావేశం

మార్చి 9 వ తేదీన బెజవాడలో

బెజవాడ, మార్చి 2

'ఆంధ్రరాష్ట్ర ఫ్యాక్టరీ వర్కర్సు ఆర్గనైజింగ్ కమిటీ క్రింది ప్రకటన చేస్తోంది.

వెంటనే ఒక కనీస కోర్కెల ప్రణాళికను మనం ఒకదానిని అన్ని ఫ్యాక్టరీల యజమానులకు మెమోరాండంరీత్యా అందచేసి, ఆందోళన చేయాలని నిర్ణయించుకున్నాం. కొన్ని ప్రాంతాలలో మాత్రమే యీ విధంగా మెమోరాండం అందచేసి, యజమానులు అంగీకరించనిచో సమ్మె పోరాటాలు జరిపి కొంతవరకు విజయం పొందారు.

అయినా నేడు యజమానులు విపరీత లాభాలను గుంజుతున్నారు. ఫ్యాక్టరీలను రేయింబవళ్ళు పనిచేయించి లాభాలను గుంజుతున్నారు. ఇంక మూడు నాలుగు నెలలలో మరలసీజను అయిపోయిందని వంకపెడతారు. కనుక యీలోగానే మనం ఫ్యాక్టరీ కార్మికుల దుస్థితిని తొలగించుటకు పూనుకోవాలి.

ప్రభుత్వం నామమాత్రంగా ఎంక్వయిరీ కమిటీని వేస్తామని ప్రకటించింది. ఈ ఎంక్వయిరీకమిటీ ఎప్పుడువస్తుందో దానికున్న హోదా ఏమిటో ఎవరికి తెలియదు. ఈ కమిటీ వచ్చినప్పుడు మన కనీసకోర్కెల ప్రణాళికను స్థానిక గ్రీవెన్సెస్‌కు కలిపి ఒక మెమొరాండంగా దాఖలు చేయండి. ఈ కమిటీ నామమాత్రమైనదే. దానిపై ఎట్టి ఆశలు పెట్టుకోనవసరంలేదు. అందుచే మీ పనిని వెంటనే మీ ప్రాంతాలలో పూర్తిచేయండి.

యజమానులకు మెమొరాండం ఇచ్చుటకు ఎంక్వయిరీకమిటీ వచ్చినప్పుడు నివేదించుటకు వెంటనే యీ క్రింది కనీసకోర్కెల ప్రణాళికను గమనించండి. వెంటనే అమలు పరచమని ఆందోళన చేయండి.

(1) కార్మిక సంఘాన్ని నిర్నిబంధంగా గుర్తించి, దానితోకోరినప్పుడెల్లా రాయబారాలు జరుపుటకు యజమానులంగీకరించాలి.

డ్రైవరు	రు75-5	150
అందరి మేస్త్రీలకు	75-5	150
హల్లర్‌మెన్, షల్లర్‌మెన్ విన్నోవర్‌మెన్	60-4	120
స్రైక్‌మెన్	60-3	100
అయిల్‌మెన్	45-3	90
మగ కార్మికులు	60-3	90
స్త్రీ కూలీలు	30-2	60

(3) వెంటనే జీవిత ప్రమాణాన్నిబట్టి పాయింటుకు రెండణాలచొప్పున కరువు భత్యాన్ని ఇవ్వాలి.

(4) ప్రతి సంవత్సరం అందరి కార్మికులకు మూడునెలల జీతాన్ని బోనసుగా అమలు పరచాలి.

(5) సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ లీవు, 15 రోజుల ప్రివిలేజి లీవు, నెల రోజులు సిక్‌లీవులు పూర్తి జీతంపై అమలు పరచాలి. అన్ని పబ్లిక్ సెలవులు పూర్తి జీతంపై అమలు జరపాలి.

(6) స్త్రీలకు మెటర్నిటీ సెలవును 3 నెలలు పూర్తి జీతంపై అమలుపరచాలి.

(7) ప్రావిడెంటు ఫండును రూపాయికి ఒక అణా చొప్పున అమలుపరచాలి.

(8) ప్రభుత్వ-సంవత్సరానికి రెండుజతల ...

ప్రభుత్వ అసమర్థత యజమానుల దుర్నయం కార్మికులనిరుద్యోగం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 27

ప్రభుత్వం ప్రజాభ్యుదయానికంటూ ఉత్పత్తిదారు - కొనుగోలుదారుల సహకార సంఘాలను, ప్రజలనుండి ప్రోగుచేసిన లక్షలకొలది డబ్బుతో స్థాపించింది. రైతులు పండించిన ధాన్యాన్ని ఆయా ప్రదేశాలకు సంబంధించిన సహకారసంఘాలకు తప్ప, ఇతర సంస్థలకు అమ్మరాదని హుకుం జారీ చేశారు. అందుచే తమ ధాన్యాన్ని కొనేదాత లేక రైతు, మిల్లులకు ధాన్యం సరవరా కానందున కూలీల నోట దుమ్ముకొట్టడం జరుగుతోంది.

ప్రతి సంవత్సరం ఈ రోజులలో అన్ని ప్రాంతాలలోనుకూడ పండిన పంట అంతా మార్కెట్‌లోనికి వస్తూండేది. ఆ కారణం వలన యింతవరకు తిరగని మిల్లులుకూడ ఈ సీజనులో తప్పకుండా తిరిగేవి. కొన్ని వేలమంది కార్మికులకు పని కలిగేది కాని ప్రస్తుతం మిల్లులకు ధాన్యం సప్లయి కానందున అదనపు కూలీలయొక్క అవసరమే లేకుండ పోతూంది.

ఇంతేకాక కొన్ని ప్రదేశాలలోని మిల్లు ...

అప్పుడే తాడేపల్లిగూడెం శ్రీరామ వర ప్రసాద రైసుమిల్లు యజమాని సుమారు 15 మంది పనివాళ్ళను రైసుమిల్లుకు పని లేదంటూ తొలగిస్తామంటున్నారు.

'ఎటుచూసినా దారిద్ర్యం, ముసురుకొన్న అజ్ఞానం'

నల్లగొండజిల్లా పర్యటనానంతరం శ్రీ హరిసర్వోత్తమరావుగారి అభిప్రాయం

హైదరాబాదు ఫిబ్రవరి 25

హైదరాబాదు తెలుగుదినపత్రిక 'మీజాన్' ప్రత్యేక విలేఖరి నల్లగొండ జిల్లాలో సంచారంచేసివచ్చిన బ్రిటిష్ ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారిని కలుసుకొనగా తమ అభిప్రాయాలను ఈ విధంగా చెప్పారు:

దేశముఖుల, జాగీరుదార్ల దౌర్జన్య ముద్రలు ప్రతి గ్రామములోనూ కరుడుకొని ఉన్నాయి. మధ్యకాలపు జమీందారీ పరిపాలన విధానంవలన ప్రజల విజ్ఞాన, రాజకీయ, సాంఘిక చైతన్యానికి సుదూరపు ప్రాంతాలలో ఉండవలసివచ్చింది అటు ప్రభుత్వాదరణా, ఇటు ప్రజా నాయకుల ...

... వెళ్ళి ఉత్తరంగా సీతాపురం వరకు 280 మైళ్ళు ప్రయాణం చేశాం. ఈ ప్రాంతంలో మూడుచోట్ల తప్ప ఎక్కడాకూడా వచ్చని ప్రదేశమన్నా మాకంట కనపడలేదు. భూములతో పాటు ప్రజల హృదయాలు, ఆశలు ...

కూడా బీడువారినాయి. హైదరాబాదు వల్ల 12 మైళ్ళవరకు తప్ప, తక్కిన ప్రాంతమంతా దరిద్ర పిశాచి వికటవిహారం ... విజ్ఞానం తక్కువ. రాజకీయ చైతన్యం తక్కువ.

గ్రామాల స్థితి

గ్రామాల పరిస్థితిలో అంతగా మార్పు మాకు కనిపించలేదు. వెట్టిచాకిరి ఇంకా ఉంది. గ్రామీణులపై జులుం ఇంకా అంతం కాలేదు. తక్కిన కష్టాలు ఉన్నవి. ... మాకు తెలియవచ్చాయి. ... విషయంలోమాత్రం కొంతవరకు ... యేర్పాట్లు జరిగాయని, ఇదివరకు ... విడిగా వుండిన దోపిడి చాలవరకు ...

... ఎవరు చేసిందేమీలేదు. కమ్యూనిస్టులు కొంత మేలుచేసినారు. వారిప్పుడు లేరు. ఎవరి రక్షణా మాకులేదు." ఇదంతా చూస్తే స్థానికాధికారులూ ప్రజాకార్యకర్తలూ కూడా గ్రామీణుల విషయంలో అంతగా శ్రద్ధ తీసుకొంటున్నట్లు మాకు తోచలేదని వారన్నారు.

రాజకీయ చైతన్యం తక్కువ

ఇక్కడ పాతకాలపు ప్రజాస్వామ్య విధానం వున్నందున రాజకీయాలంటే వేరయినవిగా యెంచుకుంటారు. అదిగాక ఈ జమీందార్లు జాగీరుదార్లు తమ ప్రజలను చదివించి విజ్ఞానవంతులను చేస్తే ఏం కొంపమునుగుతుందో అనే భావంతో ఉన్నట్లు నాకు కనిపించింది. ఇంతకూ ఆ జాగీరుదార్లకన్నా అంతగా రాజకీయాలు తెలిసినట్లు నాకు బొత్తిగా తోచవేలేదు.

విసునూరులో దొంగసాక్ష్యాలు

అంతటా దౌర్జన్యంవుంది. పరే విసునూరు దేశముఖు ప్రాంతంలో ఏమయినా విశేషం కనిపించిందా అన్న ప్రశ్నకు హరిసర్వోత్తమరావుగారు కొంత సంభ్రమంతో యిలా చెప్పారు.

వినంగా వింతే అనండి. విసునూరు దేశముఖు పాలనలోని సీతారాంపురం ప్రవేశించాం. మేము పరిశీలనకోసం వచ్చినట్లు ...



రంగాగారికి మరో జేబీ సంస్థ!

ఆంధ్రరాష్ట్రంలో 'మజ్దూర్ సేవా సంఘం' సృష్టి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు 'అధ్యక్షులు రంగాగారిచే నియమింపబడి అఖిల భారత హిందూస్థాన్ మజ్దూర్ సేవా సంఘమువారిచే ఆమోదింపబడిన, ఆంధ్ర రాష్ట్ర మజ్దూర్ సేవా సంఘమును సోదర సంఘంగా గుర్తిస్తూ ఆంధ్రదేశంలో ఇకముందు వ్యవసాయ, పారిశ్రామిక, కార్మిక రంగములందు పనిచేసే కాంగ్రెసువాదు లందరూ ఈబోర్డు యాజమాన్యాన సమావేశం కావలెనని ఆశిస్తూ తీర్మానించారు."

... నిర్ధారణ అయ్యాక, రాష్ట్ర కాంగ్రెసుకు తాబేదారుగా చేర్చుకున్నారు. యువజనకాంగ్రెస్సు, తన చెప్పుచేతల్లో వుండకపోవడం చూసి, వున్న దానిని గుర్తించకుండా "నిజమైన" యువజన కాంగ్రెసును సృష్టించడానికి సామగ్రి తయారుచేస్తున్నారు.

అవిభాజిత ప్రపంచ వలస దేశాల సంస్థ నొకదానిని ప్రచారం చేశారు. సర్. మహారాజా సింగ్‌కు విందుచేసి ఢిల్లీలో అఖిల భారత గ్రామీణ ప్రజామండలిని సృష్టించారు. ...

పార్టీకి నా విరాళం

లింగంపేట, ఫిబ్రవరి 25

"కమ్యూనిస్టుపార్టీ 8 లక్షల రూపాయలనిధికి కామ్రేడ్ సుందరయ్యగారు యిచ్చిన పిలుపును గురించి వారొక్కరు నాతో వివరంగా చెప్పారు.

నాకు చిన్నతనంలో మా తలిదండ్రులు చేయించిన 'కాలి కడియాలు' ఈవిప్లవదశలో పార్టీకివిరాళంగా ఇవ్వగలుగుతున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను.

ఇంతే కాకుండా ఇకముందునుంచి పార్టీయిచ్చే కార్యక్రమంలో శక్తికొలదీ పాల్గొనడానికి నిర్ణయించుకొన్నా. నేను పంపుతున్న ఈ విరాళమే గాక, యింకా మా పేట స్త్రీలనుంచి నిధి వసూలుచేసి త్వరలోనే సంపుతాను.

— నాగులపల్లి వెంకాయమ్మ.

పేదల పార్టీకి విరాళాలు

నందిగామతాలూకా వీరులపాడులో పిల్లలు, పెద్దలు కలసి ఒకరోజు కొందవరకి వచ్చిన 20-0-0లు కమ్యూనిస్టుపార్టీ నిధి కిచ్చారు.

చిలకలూరిపేట వ్యవసాయ కూలీసంఘ ఆధ్వర్యాన 30 మంది ఒక యకరంనేలలో పుగాకు కోతకోసి వచ్చిన రూ 12-9-0 పార్టీ నిధికిచ్చారు.

రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ బర్ల అప్పారావు తన పెండ్లి సందర్భంలో పదిరూపాయలు పార్టీనిధికి పంపించారు.

విశాఖపట్టణంలో ఒక విద్యార్థి వందరూపాయల విలువగల గడియారం పార్టీనిధికిచ్చారు.

లేఖలు

★

రాజమండ్రి లాంచి యజమాన్ల దుండగాలు

లాంచి పనివారి కష్టాలగురించి నేను లోగడ చేసిన ప్రకటన చూచినప్పటినుంచీ, లాంచి యజమాన్లు కారాలు మిరియాలునూరు తున్నారు. ఏదో ఒక మిషపెట్టి పనివారిని తీసివేస్తున్నారు. అంతర్వేదితీర్థంసందర్భంలో, రాత్రింబగళ్ళు పనిచేసినవారికి, అదనపుజీతం యివ్వలేదు.

నేను యీనెల 16 వ తేదీని లాంచిరేవు వద్ద రోడ్డుపైని వుండగా, ఏలూరి సుబ్బారావు అనే యజమాని సందివాడ రామారావు అనే అతనితో నావద్దకువచ్చి బండ బూతులుతిట్టాడు, మీదపడి గెంటుతూ, ... విరగదీస్తానంటూ బెదిరించ ప్రారంభించారు.

పనివారితో సమాధానపడలేక, యిటువంటి దౌర్జన్యాలతో లొంగదీస్తామనుకోవడంవల్ల ప్రయోజనం వుండదని యజమాన్లను హెచ్చరిస్తున్నాను.

—యలమంచిలి బలరామయ్య.

విజ్ఞాన విధ్వంసన

పత్రికలను కొని చదువుకోలేని ప్రజా సామాన్యానికని 6 నెలల క్రితం పాకాల సెంటరులో గోడవార్తాపత్రికమీదఒకటి ప్రతినిత్యము వార్తలు, రైల్వేకార్మికులకు జరుగు అన్యాయాలు వ్రాస్తున్నాము. ఈ గోడ వార్తలను ప్రతిదినము కనీసం 300 ప్రజ చదువుకుని విషయాలు తెలుసుకుంటున్నారు. పాకాల చుట్టుపట్లవుండే ప్రజా సామాన్యానికి యిదే దినపత్రిక అయిపోయింది. కాంగ్రెసువాది శ్రీ పాకాల వెంకట్రామానాయుడుగారు 25-2-47 తేదీ వుదయం 8 గంటలకు కట్టించివున్న ఆ గోడవార్తాపత్రికను తన తమ్మునిచేత పగులగొట్టించారు. భారతదేశ ప్రజలను మూర్ఖులుగా ఉంచగలిగినంతకాలం, శాశ్వతంగా తన దారుణ పరిపాలనను సాగించచూచే బ్రిటిష్ గవర్నమెంటుకు యీ గోడవార్తాపత్రికలు గిట్టకపోవడం సహజం. నాయుడుగారు చేసినపని ప్రజలను విజ్ఞానవంతులనుగాచేసి స్వాతంత్ర్య పోరాటంలోనికి తేవలసిన, కాంగ్రెసు పద్ధతి కాదు. ఇది ప్రజాశత్రువులు చెయ్యవలసిన పని.

నా గుర్తు,

రైల్వేయూనియన్ ఆర్గనైజరు.

పశు, వ్యవసాయ పారిశ్రామిక యస్. పి. సి. ఏ. ప్రదర్శనములు

బెజవాడలో, మార్చి 7, 8, 9

గవర్నమెంటు పశువైద్యశాల కెదురుగా మర్కెటులో జరుపబడునని, కార్యదర్శి యమ్. శివరామరావుగారు వ్రాస్తున్నారు.

ఫిబ్రవరి నెలకు నూలు రాలేదు

పశ్చిమ గోదావరిజిల్లా చేనేత పారిశ్రామికుల ఇక్కట్లు

పాలకొల్లు, ఫిబ్రవరి 28

పశ్చిమ గోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘాధ్యక్షుడు, దాసిన పెద అప్పన్నగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 9 వేల చేనేత మగ్గాలు వున్నవి. ప్రభుత్వం యీ జిల్లాకు నిర్ణయించిన నూలు. యీనెల కూడా పూర్తిగా రాలేదు. ప్రక్కన వున్న కృష్ణా, తూర్పు గోదావరిజిల్లాలలో పూర్తిగా నూలువస్తున్నది. ఈజిల్లాలో 5, 6 రోజులకు సరిపడే నూలు మాత్రమే రావడంవల్ల పారిశ్రామికులు నానాయిబ్బందులు పడుచున్నారు. "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఆ కొద్ది నూలుకూడా ఫిబ్రవరి నెలలో అసలే రాలేదు. దీనితో పారిశ్రామికులు మలమల మాడిపోతున్నారు.

మిల్లులను కమాండీరు చేసి మద్రాసు ప్రభుత్వం నూలు కరువు తీర్చకపోవడం శోచనీయం. నూలు కరువు తీర్చుటకు యిప్పటికైనా చొరవ తీసుకొని కాంగ్రెసు ప్రభుత్వం (1) మిల్లులను కమాండీరు చేయాలి. (2) ఇప్పుడు వున్న మిల్లులలో మూడు షిఫ్టులు పెట్టి అధిక నూలు ఉత్పత్తి చేయించాలి. (3) క్రొత్త నూలు మిల్లులు వెంటనే స్థాపించాలి.

ఈవిధముగా చేయించుటకు పార్టీ భేదాలు లేకుండా చేనేత పారిశ్రామికులంతా తీవ్రమయిన ఆందోళనచేయాలని కోరుచున్నాను.

తూర్పు గోదావరి జిల్లా చేనేత సంఘం

కార్యవర్గ తీర్మానాలు

పెద్దాపురం, ఫిబ్రవరి 25

తూర్పు గోదావరిజిల్లా చేనేత సంఘ వర్కింగు కమిటీ శ్రీ మాడా సుబ్బారావుగారి అధ్యక్షతను ఫిబ్రవరి 23 వ జరిగింది.

ఆ రోజునసే ప్రధాని ప్రకాశంగారు కాకినాడ వచ్చిన సందర్భంలో, ఒక మెమోరాండం సమర్పించబడింది. మెమోరాండంలో, తక్షణం నూలు కరువు, బట్టకరువు సమస్యా పరిష్కారానికి, తీసుకోవలసిన విషయాలు వివరించబడ్డాయి.

సమావేశంలో, నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంటు, మాడా సుబ్బారావు, వైస్ ప్రెసిడెంటు, చిట్టాడ చిన్న, ప్రధానకార్యదర్శి పడాల రామారావు,సహాయ కార్యదర్శి పుర్సుల తమ్మయ్యగార్లనూ, మరి 9 గురు కార్య నిర్వాహకులుగాను ఎన్నుకోబడిరి.

'ప్రజా రక్షణ' ఆర్డినెన్సును వెంటనే రద్దుచేయాలనీ, అరెస్టు అయిన నాయకు లందరినీ విడుదల చేయాలనీ తీర్మానించారు.

కృష్ణానదిలో నీరు

బెజవాడ, మార్చి 1

ఈరోజున కృష్ణానదిఆనకట్టమీదుగా 2.4 అడుగులనీరు ప్రవహిస్తోందని కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు గారు తెలియచేస్తున్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ల ఘోర దౌర్జన్యం

నరసరావుపేట ఫిబ్రవరి 27

నరసరావుపేట తాలూకా రైతుసంఘకార్యదర్శి శ్రీ గిరిరాజు సత్యనారాయణ యిలా వ్రాస్తున్నారు.

చిలకలూరిపేటలో 25-2-47సాయంత్రం 8-30 గంటలకు సాతులూరి కమల అనే స్త్రీని చిలకలూరిపేట పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు, నరసరావుపేట సర్కిలు యిన్స్పెక్టరు పోలీసుస్టేషనులో దుగ్సాషలాడి మర్మ అవయవములమీద తన్నినందున నెత్తురుకారి స్పృహతప్పి పడిపోయినది. వెంటనే గ్రామ ప్రజలు యీ అన్యాయమును గర్హించుచూ పోలీసుస్టేషను దగ్గరచేరినారు. ది 26-2-47 ఉదయం నరసరావుపేట పోలీసు డిప్యూటీ సూపర్నెంటు, ప్రభుత్వడాక్టర్లు,సబ్‌మేజిస్ట్రేటు చిలకలూరిపేటకువెళ్ళి కమలను తీసుకవచ్చి నరసరావుపేట ఆస్పత్రిలో చేర్పినారు. ఆమె తల్లీ, చెల్లెలు 4 నెలల గర్భమునో యున్న దని 26 2-47 మధ్యాహ్నం సిందం బయట పడినదని చెప్పుచున్నారు. ది 26-2-47 రాత్రి పోలీసుయిన్స్పెక్టర్లు యిద్దరూడాక్టరుతో మంతనములాడి రాజీ పడమని ఆమె బంధువుల నిర్బంధపెట్టుచూ, మరొవైపు ప్రజలపై తప్పుడు కేసులు పెట్టుటకు రికార్డు సృష్టించుచున్నట్లుగా తెలియుచున్నది. గదివద్దకు ఇతరులు వెళ్ళకుండా పోలీసుకావలా పెట్టారు. పై అధికారులు వెంటనే కల్పించుకొని ఈ దురంతమును విచారించాలి:

గ్రామ ఆహారకమిటీలో అక్రమాలు

మాచేరు, ఫిబ్రవరి 27

మాచేటి గ్రామ ఆహారకమిటీ ప్రెసిడెంటు ప్రజలనుండి రేషను గుడ్డలకు కిరోసిన్ కార్డులకు ఖరీదుకు మించి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నాడు. గ॥ 15 రెండుఅణాలు వసూలు చేయడం ఈ ప్రెసిడెంటుకు మామూలయింది, ఇంకా గ్రామంలో కోటా గుడ్డ వస్తుందని ముందుగానే పైకము తీసుకుని తరువాత లేదు పొమ్మంటున్నాడు. పోనీ పైంకూడా తిరిగి యిచ్చుటలేదు. పంచదార కూడా తన యిష్టంవచ్చిన రీతిని పంచి కొందరికి యివ్వ నిరాకరిస్తున్నాడు. పై అధికార్లు విచారించి ప్రెసిడెంటు చేస్తున్న అక్రమాలను అరికట్టకోరుతున్నానని దావరాల బ్రహ్మానందరావుగారు వ్రాస్తున్నారు.

సహకార సంఘమే కమిషన్ వసూలు చేస్తుంది

కలవపాముల, ఫిబ్రవరి 28

కృష్ణాజిల్లా ముదుమూరు ఉత్పత్తిదార్ల కొనుకోలుదార్ల సహకార సంఘములో ఈసారిలో రాయబడిన కొబ్బరినూనె కోటా పంపకము ఏరియాలోనున్న ముదుమూరు, కాటూరు, కలవపాముల, టోకపాడు గ్రామములకు పంచియిస్తూ వీశె 1కి 2-7-0లు కంట్రోలు దరైయుండగా వీశె రు 2-10-0లు అమ్ముచున్నారు. ఎక్కువ ఖరీదుకు ఎందుకు అమ్ముచున్నారని అడుగగా స్టోర్సు సెంటరు నుండి తెచ్చినందుకు బండిబాడుగ అయినదనియూ తరుగు వచ్చినదనియూ చెప్పుచున్నారు. గవర్నమెంటు కంట్రోలు ప్రకటనలో ఎచ్చటా ఖర్చులు వసూలుచేయమని లేకపోయినప్పటికీ అన్యాయముగా వసూలు చేయుచున్నారు. బాడుగఖర్చులు అయిననూ రెండు మైళ్ళకు 6 డబ్బాలకు 2-0-0 కన్నా ఎక్కువ కాకపోయినప్పటికీ డబ్బా 1కి 2-0-0 అదనముగా వసూలుచేయుచున్నారు. ఈ విధముగా గవర్నమెంటు రిజిష్టరుసొసైటీలలో కూడా ప్రజలవద్ద కమిషను కాజేయుట సహించరానిది కాబట్టి అధికారులు విచారించి ఈ అధిక ధరలను అరికట్ట కోరుతున్నానని యార్లగడ్డపూర్ణచంద్రరావుగారు వ్రాస్తున్నారు.

సవరణ

నిన్న ప్రకటించిన శ్రీయుతులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, స్వామియ్యశాస్త్రిగార్ల స్టేటుమెంటు ఆఖరుపేరాలో 'రాజకీయ ఖైదీలను విడుదల చేసినందుకు' అనుటకు బదులు విడుదల చేయనందుకు అని అచ్చు పొరపాటుపడింది. దీనిని సవరించుకొని చదువ ప్రార్థన.

బానిసవిద్యావ్యవస్థనుమాన్ప ... డిటెన్షన్లు రద్దుకా...

నెల్లూరుజిల్లా విద్యార్థిమహాసభలో ప్ర...

అల్లూరు, ఫిబ్రవరి 25

"డిటెన్షన్ విధానాన్ని తుడిచిపెట్టాలి. బానిస విద్యావిధానానికి స్వస్తి చెప్పాలి. స్వతంత్ర జాతీయ విద్యావిధానం ప్రవేశ పెట్టాలి" అనే నినాదాలతో అల్లూరు బజార్లు ప్రతిధ్వనించాయి. ఎక్కడచూచినా "స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయం" జెండాలు రెపరెపలాడాయి. జిల్లాలోని వివిధ కాలేజీ, హైస్కూళ్ళ నుండి వచ్చిన 600 మంది విద్యార్థులు పూరేగింపుతో అల్లూరు బజార్లన్నీ కిటకిటలాడేయి.

7 వ నెల్లూరుజిల్లా విద్యార్థి మహాసభకు 40 మంది డెలిగేట్లు 60 మంది ప్రేక్షకులు ప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు. 5 గురు విద్యార్థులతో కూడిన అధ్యక్షవర్గం సమావేశాలకు వరుసగా అధ్యక్షత వహించారు. వేరువేరు హైస్కూళ్ళనుండి వచ్చిన ప్రతినిధులు చర్చల్లో వుత్సాహంతో పాల్గొని తమ యువక హృదయాలలో దాగివున్నవారి స్వతంత్ర్యాభిలాషను, త్యాగశక్తులను, పట్టుదలను వెల్లడిచేశారు.

... త్వము అధికార రహితమైనవన్నీ, వాటిని వదలి జాతీయ సంస్థలైన కాంగ్రెసు - లీగులు వెంటనే ప్రజాఉద్యమాలద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించాలని. ఆర్. ఐ. యన్., ఐ. యన్. ఏ వీరుల అభినందిస్తూ నాయకుల వారికి చేసిన వాగ్దానాలను అమలులో పెట్టాలనీ, తీర్మానాలు చేశారు.

జిల్లాలో, 7 కేంద్రాలలో 485 సభ్యత్వం గల్గిన జిల్లా విద్యార్థిఫెడరేషన్ ఈసంవత్సరం జరిపిన పోరాటాలను వివరిస్తూ, గత సంవత్సర కార్యదర్శి శ్రీ ఎల్లమందారెడ్డి రిపోర్టు చదివాడు. ముఖ్యంగా నెల్లూరులో డిటెన్షన్‌కు వ్యతిరేకంగా జరిగిన సమ్మె, నిరశనవ్రతాలను వివరంగా వర్ణించి, విద్యార్థి కాంగ్రెసు ఫెడరేషన్, ముస్లింవిద్యార్థి ఫెడరేషన్లమధ్య ఏర్పడ్డ ఐక్యతను అభినందిస్తూ, అన్నియూనిట్లలోను, అదేవిధంగా ఐక్య విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని ప్రబోధించారు.

23 వ తేదీ రాత్రి 8 గంటలకు ప్రత్యేకంగా నిర్మించబడ్డ "అల్లూరు సీతారామరాజు నగర్" లో మహాసభ ప్రారంభమయింది. విద్యార్థులే గాక ఇతర వర్గాలమంది 3 వేలకు పైగా స్త్రీలు, 7 వేలకు పైగా పురుషులు మహాసభకు వచ్చారు. అందులో ఎక్కువగా రైతులు, కూలీలున్నారు.

డాక్టరు సచ్చిదానందంగారు (కావలి) సభకు అధ్యక్షత వహించారు.

"స్వతంత్రభారత్‌కి జై, విద్యార్థి ఉద్యమం వర్థిల్లాలి" అనే నినాదాల మధ్య వదివేల మంది కరతాళధ్వనుల మధ్య అధ్యక్షులు డాక్టరు సచ్చిదానందంగారు లేచి విద్యార్థి ఉద్యమాన్ని అభినందిస్తూ ఉపన్యసించారు.

మహాసభను ప్రారంభిస్తూ శ్రీ వేములపాటి అనంతరామయ్యగారు బానిస విధానంలోని అనర్థకాలను విపులీకరించారు. విద్యావిధానంలో మార్పులు తీసుకు రావడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పోరాడవలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

ప్రతినిధుల సమావేశంలో చేయబడ్డ ముఖ్యతీర్మానాలు కొన్ని చదివి వినిపించారు. శ్రీ ఎల్లమందారెడ్డి ఆర్డినెన్సుపై మాట్లాడుతూ, అది ప్రజల సర్వహక్కులను ...

... నాశనం చేస్తున్నదని, ... కూలీ, విద్యార్థి వుద్యమాలను ... యని, అరెస్టు కాబడ్డ ... వెంటనే విడుదల చేయ... డాన్ని కోరారు.

రాత్రికి ఉన్నగుండూరు వారిచే "స్వతంత్ర పోరాటం" నాటిక, బుర్రకథ, చెంచు ... దీపావళికలు ప్రదర్శింపబడ్డాయి.

కృష్ణాజిల్లా 9 ... యువజనమహా...

చినవోగిరాల ...

మార్చి 17, 18, 19 తే...

23-47 వ రాత్రి 9 గంటలకు ... రాలలో కేంద్ర యువకులసమావేశం ... జిల్లా యువజన సంఘాధ్యక్షుడు ... బెజవాడమంది మహాసభ ప్రదేశం ... వోగిరాలకు మార్చబడింది. ... రాలు యీ క్రింది అడ్రసుకు వ్రాయ...

వై. వి. కృష్ణారావు

కృష్ణాజిల్లా యువజనసంఘం

చినఓగిరాల, ఉయ్యూరు పోస్టు, కృష్ణాజిల్లా.

సభలూ-సమావేశాలు

మాచవీడుతాలూకా రైతుసంఘ ప్రతినిధుల సమావేశం మార్చి 5 వ తేదీ ... పల్లిలో జరుగుతుంది.

• •

ఏలూరుతాలూకా రైతుసంఘ ... జాడీ సమావేశం మార్చి 5 వ తేదీ ఏలూరు రైతుసంఘ ఆఫీసులో జరుగుతుంది.

జోహార్లు

కామ్రేడ్ కొర్లిపర శీమేశ్వర... బెజవాడలో ప్రమాదవశమున రైలు ... మధ్యపడి అకస్మాత్తుగా మరణించారు. ఈ కామ్రేడ్ మూడు సంవత్సరములనుండి కమ్యూనిస్టుపార్టీసభ్యుడుగా ఎంతో త్యాగంతో పార్టీ యిచ్చిన అనేక బాధ్యతలను నిర్వహించి గ్రామసభ్యులకు ఆదర్శప్రాయుడయ్యారు. ఈ కామ్రేడ్‌కు మా జోహార్లు. అతని కుటుంబానికి మా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తున్నాం.

గ్రామ కమ్యూనిస్టుకమిటీ, పెదవల్లపూడి.

(2 వ పేజీ తరువాయి)

మేము చేస్తున్న గ్రంథాలయోద్యమ ప్రచారం అరణ్యరోదనం అయింది. ... ప్రాంతం సాక్ష్యం ఇచ్చింది. ... కారణం ప్రభుత్వోద్యోగులే. ... గ్రంథాలయం తలుపులు ... వుంది. గ్రంథాలయం ... కిటికీనుండి తొంగిచూశాము. గ్రంథాలయం మధ్య వేరుకనగరాని వందివుంది. ... గోనెలనిండి వున్నాయి. భారతాది గ్రంథాలు గోనె మూతినుండి ... తొంగిచూస్తున్నాయి. మా గ్రంథాలయ... మానికి చెంపదెబ్బ తగిలినట్లయింది.

("మీజాన్" నుండి ...)

సూర్యాపేట విద్యార్థుల అఖండ విజయం

హెడ్మాష్టరు దుండగాల ఆటకట్టు

హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యపోరాట ఫలితం

(మా విలేఖరి)

సూర్యాపేట, మార్చి 1

సూర్యాపేట హైస్కూలు విద్యార్థులు ఫిబ్రవరి 16 నుండి 18 తేదీవరకు సమ్మె చేసి అఖండవిజయం సాధించారు. హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యతముందు అధికారులు లొంగిరాక తప్పలేదు. అప్పటి సమ్మెకు పూర్వ వృత్తాంతం కొంత తెలుసుకోడం అవసరం.

కరీంనగర్ హైస్కూలునుండి కొంతమంది విద్యార్థులను తొలగించినందుకు సూర్యాపేట విద్యార్థులు సానుభూతి సమ్మె చేశారు. హెడ్మాష్టర్ పోలీసులచే విద్యార్థులపై లాఠీచార్జీచేయించారు. ఈ దుండగాన్ని నిరసించుతూ సూర్యాపేటవిద్యార్థులు, కార్మికులు సమ్మెచేశారు. రిజర్వు పోలీసులు తిరిగి వారిపై అత్యాచారాలు సాగించారు కార్మికులను పనినుండి తొలగించారు. పట్టణ ప్రముఖ నాయకులను కొంతమందిని అరెస్టు చేశారు. సూర్యాపేట హైస్కూలు విద్యార్థులను పదముగ్గురిని స్కూలునుండి తొలగించారు.

గంజాయి-త్రాగుబోతు వాడగాడు అయిన హెడ్మాష్టరు

ఇంతేగాక హెడ్మాష్టరు వట్టి అవినీతి పరుడు. విద్యార్థులపై నిర్బంధ చర్యలు జరపడమే గాక వారినుండి లంచాలు కాజేయడం పరిపాటి. వంతుక్కపైన, చప్రాసీల (స్కౌట్స్)పైన అధికారాలు చలాయించడం, వెట్టి చేయించుకోడం మామూలు. వీరికి ఇటీవల్ని "వద్దుబాటు" కూడా వున్నాయి. [illegible] (సారాయి) అడుతాడు. గంజాయి తాగుతాడు. అజమాయిషీ పేరిట విద్యార్థుల హాస్టళ్లకు, వంతుళ్ల ఇండ్లకు రాత్రిళ్లు వెళ్ళడం, అసభ్యమైన పనులు చేయడం, స్త్రీలచే చీవాట్లు తినడం ఈయన నిత్యకృత్యం.

ఈ అవమాన పరిస్థితులనుండి బయటపడాలని విద్యార్థులు సమ్మె చేయదలచారు. ఈ క్రింది కోర్కెలు నెరవేర్చనిచో ఫిబ్రవరి 16 నుండి సమ్మెచేస్తామని నోటీసిచ్చి, ఫిబ్రవరి 16 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు.

విద్యార్థుల కోర్కెలు

విద్యార్థుల కోర్కెలివి: (1) హెడ్మాష్టరును అసహనమునుండి తొలగించాలి. అయన చేసిన దుండగాలను విచారించాలి. (2) ఇదివరకటి సమ్మెలో తొలగించబడిన విద్యార్థులను స్కూలులో చేర్చుకోవాలి. (3) విద్యార్థులచే నడుపబడే హాస్టల్‌పై నిర్బంధాలు తొలగించాలి. (4) విద్యార్థి యూనియనును గుర్తించాలి. (5) సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన ప్రజానాయకులను విడుదల చేయాలి. (6) విద్యార్థి హాస్టల్ నాయకుడైన ధర్మభిక్షం, అనంతరామారావ్ గారలను విడుదలచేయాలి. (7) విద్యార్థులపైనున్న నిర్బంధశాసనాలు తొలగించాలి (8) విద్యార్థులకు అవసరమైన కిరోసిన్ మొదలైన అవసర వస్తువులు ఇప్పించాలి.

ఫిబ్రవరి 16 నుండి 18 వరకు సమ్మె దిగ్విజయంగా సాగింది. కాంగ్రెసు, కమ్యూనిస్టు, లీగ్ విద్యార్థులందరూ, హిందూ-ముస్లిములు భేదాలు పాటించక, సమ్మెకమిటీని ఎన్నుకొని సమ్మెను జయప్రదంచేశారు.

సమ్మెభగ్నం చేయడానికి అధికారుల కుట్ర

పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు సమ్మెను భగ్నంచేయాలని ప్రయత్నించారు. రౌడీలకు కల్లు త్రాగించి విద్యార్థులపైకి పంపారు. [illegible] [illegible] కాక అనేకాడి [illegible] [illegible] విద్యార్థులను కొట్టారు. [illegible] విద్యార్థుల అతిథిగ తగిన [illegible], అతడు సబ్ ఇన్‌స్పెక్టర్‌తో మొత్తుకొనగా 10 మంది పోలీసులతో అతడు వచ్చి విద్యార్థులను బెదరించాడు.

విద్యార్థినాయకులలో ఒక ముస్లింయువకుడున్నాడు; ఆయన పేరు ముర్తజా అలీబేగ్. ఈయన తండ్రి ప్రభుత్వోద్యోగి. తండ్రి సమ్మెలో పాల్గొనవద్దని ఈయనపై ఎన్నో విధాల ఒత్తిడి తెచ్చాడు. కాని అలీబేగ్ వినలేదు. తుదకు ఇంటికి వెళ్ళడంకూడా మానివేశాడు. సూర్యాపేట పోలీసు యిన్‌స్పెక్టర్ అలీబేగ్‌ను తన యింటికి తీసుకుపోయి "నీవు ముస్లిం విద్యార్థివి. నీవు ముస్లిం ప్రభుత్వాన్ని ఎదుర్కొడం పనికిరాదు" అని మత ద్వేషం పెట్టజూచాడు. అదీ లాభం లేకపోతే 2 గం॥ లు నిర్బంధించి వదలివేశాడు.

స్థానిక కాంగ్రెసువాదుల ధోరణి

స్థానిక కాంగ్రెసు వాదులైన ఓరుగంటి వెంకన్న, ఆర్యవైశ్య విద్యార్థులను హాస్టలు విద్యార్థులను సమ్మెనుంచి విరమింపజేయడానికి ప్రయత్నించారు. డాక్టర్ శర్మ కూడ సమ్మెలో పాల్గొంటే సర్కార్ హాస్టలు విద్యార్థులను హాస్టలునుండి వెళ్ళగొడతానని బెదరించాడు. [illegible] నాగభద్రంగారనే మరొక కాంగ్రెసువాది కూడా సమ్మె విచ్ఛిన్నము చేయడానికి ప్రయత్నించారు. కాని వీరి ఆటలు సాగలేదు.

ప్రతిరోజూ స్కూలువద్ద పికెటింగు శాంతంగాజరిగింది. సాయంత్రం 400 మంది విద్యార్థులు "హిందూ-ముస్లిములు ఏకంగావాలి; హెడ్మాష్టర్ దుర్మార్గాలు నశించాలి" అనే నినాదాలతో ఊరేగేవారు. విద్యార్థులెవరూ స్కూలు కురాకపోవడంజూచి హెడ్మాష్టరు స్కూలు మూసివేశాడు.

పై అధికారి రాక-విద్యార్థుల విజయం

నాల్గురోజులు సమ్మె జయప్రదంగా జరిగాక 19 వ తేదీన విద్యాశాఖ సదరు మొహతెమీం సూర్యాపేటవచ్చాడు. హెడ్మాష్టర్ లంచగొండితనాన్ని, దుండగాలను విచారించాడు. విద్యార్థులనుండి హెడ్మాష్టరు కాజేసినవాటికి డబ్బు ఇప్పించుతామనీ, స్కూలునుండి తొలగించిన విద్యార్థులను మళ్ళా చేర్చుకొంటామనీ, విద్యార్థి యూనియన్ను గుర్తించుతామనీ, హెడ్మాష్టరును మూసం దివాంలో తొలగించుటకు పై అధికారులకు రికమెండ్ చేస్తామనీ, విద్యార్థినాయకులకు అభయమిచ్చారు. తర్వాతతొలగింపబడ్డ విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొన్నారు.

రౌడీల క్షమార్పణ

విద్యార్థులు సమ్మెలో విజయం పొందారు. 20 వ తేదీనుండి పాఠశాలలోకి వెళ్ళారు.

విద్యార్థుల ఈ విజయంజూచి ఇదివరలో విద్యార్థులనుకొట్టిన రౌడీ విద్యార్థులవద్దకు వచ్చి క్షమాపణకోరారు. సమ్మెదినాలలో ఒక విద్యార్థిని బూటుకాలితో తన్నినమరొక ఉద్యోగికూడా వచ్చి తప్పు క్షమించండని ప్రతిమాలాడు. హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యపోరాటం అన్ని అవరోధాలను దాటి దిగ్విజయం పొందింది.

బెంగాల్ విభజన కూడదు

గాంధీజీ ప్రకటన

బీహారు పర్యటనకు ప్రయాణం

చాంద్‌పూర్, ఫిబ్రవరి 2

గాంధీజీ ఈ రోజు సాయంత్రం చాంద్‌పూర్ చేరారు. ఇక్కడినుండి నోదేపూరుగుండా వీరు బీహారు పర్యటనకు ఈ రాత్రి బయలుదేరుతున్నారు.

నయ్యద్ మహమ్మద్ (బీహారు మంత్రి) అక్కడి పరిస్థితులు బయటికి కనబడేటంత హాయిగాలేవని, ప్రాపినందువల్ల బీహారుకు గాంధీజీ వెడుతున్నారు. తిరిగి [illegible] వస్తానని గాంధీజీ అన్నారు.

మార్చి 1 వ తేదీ హైమ్‌చార్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ బెంగాలును హిందూ, ముస్లిం ప్రాంతాలుగావిడగొట్టడం బలవంతం మీదజరుగరాదనిగాంధీజీఅన్నారు. "బెంగాలు విభజనకు వ్యతిరేకంగా పూర్వం తీవ్రంగా పోరాడింది. నేడుకూడ బలవంతంగా విభజన జరగరాదు, అందుకు నేను వ్యతిరేకిని. అలాగే బలవంతంగా ఐక్యభారతం నిర్మించాలన్నా నేను ఒప్పుకోను"

ఇంకా ఇలా అన్నారు:

"బెంగాలులో రెండు పాలనా సంస్థలను ఏర్పరచడం జనాభా పంపకంలాగే. ఆచరణ యోగ్యం కానిది. ఇందువల్ల సామరస్యం నాశనమవుతుంది. రెండుమతాల నాయకులు మైత్రితో విభేదాలు తొలగొట్టుకొనాలి మిగత మార్గాలన్నీ పరుచర్యలకు దారితీసి. మూడోవానికి పట్టం కట్టబెడతాయి."

చాంద్‌పూర్‌నుండి ఈరాత్రి గాంధీజీ స్టీమరులో బయలుదేరారు.

పాలస్తీనాలో మార్షల్‌లా

దౌర్జన్యాలను అరికట్టడానికంటూ బ్రిటిష్ మిలిటరీ తీవ్రచర్యలు

జెరూసలం, మార్చి 2

పాలస్తీనాలోని యూదు దౌర్జన్యవాదులు బ్రిటిష్ అధికారులపై చిన్న మరొక పెద్ద దెబ్బతీశారు.

జెరూసలంలోని బ్రిటిష్‌మిలిటరీ ఉన్నతోద్యోగుల నివాసస్థానమయిన "ఆఫీసర్సు క్లబ్బు"ను ప్రేలగొట్టారు. మొత్తం 19 మంది చనిపోయారనీ, 26 మంది గాయపడ్డారనీ ఇంతవరకు తెలిసింది. చనిపోయిన వారిలో 6 గురు సైనికోద్యోగులు.

మరొకచోట ఒకబ్రిటిష్ మిలిటరీ కారును ప్రేలగొట్టి ముగ్గురు సైనికులను చంపారు.

వెంటనే బ్రిటిష్ సైనికులు ఆ ప్రదేశం చుట్టూ కాపలా నిలిచారు.

హైఫాహార్బరులో దౌర్జన్యకాండ

ఇంచుమించు ఆదే సమయంలో కొంతమంది యూదు దౌర్జన్యవాదులు హైఫాహార్బరులో నిలువెల నస్లయి స్థలాలను నాలుగింటిని ప్రేలగొట్టారు. అక్కడి నూనె నిలవలు తగులబడిపోతున్నాయి.

మార్షల్ లా

యూదు దౌర్జన్యవాదులను పూర్తిగా అరికట్టడానికంటూ బ్రిటిష్ అధికారులు, యూదులెక్కువగా నివసించే మియాషారిమ్ జిల్లాలోనూ, యూదు పట్టణమైన టెల్‌అవీవ్‌లోను దాని నాలు [illegible] చిన్న పెటా [illegible] గాన్ గ్రామాలలోనూ, మరొక గ్రా[illegible] చట్టరీత్యా మార్షల్లాను అమలు[illegible] టెల్ అవీవ్‌లో కర్ఫ్యూ [illegible] అమలుజరిపారు. మొత్తం పాల[illegible] ఉన్న 6 లక్షల మంది యూదుల్లో [illegible] 80 వేలమంది ఈ ప్రదేశాల్లో నివసి[illegible] నిన్నటి ఘటనలకు కారకులు [illegible] లోనే ఉన్నారని అధికారు లనుకొం[illegible] మార్షల్లా ఉన్నంతకాలం వీరందరికీ [illegible] పరిపాలనలో ఉండే సౌకర్యాలేవీ [illegible] ఉండా పోతాయి. ప్రభుత్వ కార్యాలయ[illegible] కోర్టులు మూసివేయబడతాయి. మిలిటరీ [illegible] కారులు అవసరమనుకుంటే బ్యాంకు[illegible] కూడా మూసివేస్తారు. టెలిఫోన్, [illegible] సౌకర్యాలు ఆపివేస్తారు. దౌర్జన్య [illegible] అంతమయ్యేవరకు ఈ కట్టుదిట్టాలు[illegible] బ్రిటిషు సేనాధిపతి జనరల్ గేల్ [illegible] టించాడు.

ప్రభుత్వ ప్రకటన

"దౌర్జన్యవాదులను అరికట్టడం [illegible] పూర్తిగా కొనసాగుతుంది అని యూదు [illegible] సంస్థను కోరుతూ, వెలరోజుల్లు [illegible] విద్యాను. యూదు జాతీయసంస్థ సహకా[illegible] చేయ నిరాకరించింది." అని పాలస్తీనా ప్రభుత్వము ప్రకటించింది. "ఇప్పుడు మార్షల్లా అమలు జరుపవలసివచ్చుట ఈ సహాయ [illegible] కరణే కారణం. ఈ వెలరోజుల్లో 16 దుండగాలు జరిగాయి. 20 మంది చనిపోయారు. 31 మంది గాయపడ్డారు. (విశ్వనిధా[illegible])

యూదు జాతీయసంస్థ, యూదు [illegible] కౌన్సిలు నాయకులు ఈవేళ సంయుక్త సమావేశం జరిపారు. నిన్నటి ఘటనలో జరిగిన ప్రాణనష్టానికెంతో విచారం తెలియజేశా[illegible]. కాము సహాకారం చేయకపోవడంవల్లనే [illegible] పరిస్థితులేర్పడ్డాయని బ్రిటిష్‌అధికారులుచేసిన ప్రకటనను ఖండించారు. "కొద్దిమంది దుండగీడులు చేసిన చర్యలకు [illegible] యూదు ప్రజానీకాన్ని ఇబ్బంది పెట్టడం [illegible] దాగునే" దన్నారు. "దౌర్జన్యాల నరికట్టడానికి యూదు ప్రజలు తప్పకుండా కృషి చేస్తారని మరొకసారి నొక్కి చెబుతున్నాము" అన్నారు.

బ్రిటిష్ వలస విధానం జాతికే కళంకం

కమ్యూనిస్టు మహాసభలో ఖండన పరంపర

లండన్, మార్చి 2

బ్రిటిష్ సామ్రాజ్యదేశాల కమ్యూనిస్టు మహాసభలో దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు శామ్యూల్ డుప్లెస్సిస్ ఈవేళ మాట్లాడుతూ ఇలా అన్నాడు:

"లోగడ మిత్రరాజ్యసమితి మహాసభలో నైరుతి ఆఫ్రికా సమస్య చర్చకువచ్చినపుడు అక్కడి తెల్లవాళ్ళు, తదితరులుకూడా దక్షిణాఫ్రికాలో చేరిపోవాలని కోరుతున్నట్లు స్మట్సు వాదించాడు. నైరుతి ఆఫ్రికాను ఎలాగయినా కబళించాలనే దురాక్రమణ వాంఛతో స్మట్సు ఈ పచ్చి అబద్ధాన్ని సృష్టించాడు.

"దక్షిణాఫ్రికాలోని అభివృద్ధికాముకులందరూ కూడా ఈ దురాక్రమణ వాంఛను ఖండిస్తున్నారు. తన దేశంలోని యూరపియనేతరులను స్మట్సు ప్రభుత్వం హింసిస్తున్న పద్ధతిని చూస్తే, మరొకదేశాన్ని పాలించే అర్హత దీనికేమాత్రం లేదని రుజువవుతూంది"

అతనింకా ఇలా అన్నాడు,

"దాస్య విముక్తికోసం, ప్రజాస్వామ్యం కోసం వలసదేశాల ప్రజలందరూ తీవ్ర పోరాటం సాగిస్తున్నారు. కాని, ప్రతి రంగంలోను ఈ స్వాతంత్ర్యపోరాటాన్ని అణగద్రొక్కడానికి బ్రిటిష్ సేనలను ఉపయోగిస్తున్నారు. దీనితో, రాజకీయ విజ్ఞానంలేని ప్రజల్లో ఇంగ్లీషు ప్రజలందరిమీద ద్వేష భావం పెరుగుతూంది.

"బ్రిటన్‌లో ఉన్నది లేబరుప్రభుత్వమే అయినా స్మట్సు ప్రభుత్వం దక్షిణాఫ్రికా కార్మికోద్యమంపై దెబ్బ తీస్తూంటే నోరు మెదపలేదు. (ఇటీవల దక్షిణాఫ్రికా గని కార్మికులు సమ్మెచేస్తే, కార్మికనాయకుల మీదా, కమ్యూనిస్టు నాయకులమీదా స్మట్సు ప్రభుత్వం రాజద్రోహంలాంటి తప్పుడు కేసులు బనాయించింది.) బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో కీలుబొమ్మయిన ఈ స్మట్సు ప్రభుత్వమూ, వలసదేశాలఉద్యోగులు నిర్భయంగా ఈదాడులు సాగించడంచూస్తే, జాతీయ దురహంకారంతో కూడిన బ్రిటిష్ పోషకుల ప్రభుత్వ అనుమతితోనే అది జరిగిందనుటకు సందేహంలేదు."

గుత్త వ్యాపారుల పెత్తనం

పడమటి ఆఫ్రికా ప్రతినిధి దెస్మాండు బకర్ కూడా ఈవేళ మాట్లాడాడు. వలస దేశాలపట్ల పార్లమెంటు లేబరు సభ్యులు కొందరు చూపుతూన్న శ్రద్ధ లేబరుపార్టీకి, వలస ప్రజలకు తోడ్పడగల సంస్థ అనే ప్రతిష్ఠ తెచ్చిపెట్టిందన్నారు. "కాని, వలస ప్రజల అభివృద్ధికి ఆచరణయోగ్యమైనప్లాను లేని తయారవుతూన్న, వలసదేశ ప్రజలకు కలుగుతూన్న మేలు మాత్రం ఇంతవరకు శూన్యం" అని అన్నాడు. "గుత్తవ్యాపారుల పెత్తనానికి ఏలాంటిఆటంకంలేకుండాచేశారు. పైగా వలసదేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో వీరికి ప్రధానపాత్రను అప్పగించారు. ఈ సామ్రాజ్యవాద పీడననుండి విముక్తికోసం పోరాడుతూన్న వలసప్రజలకు బ్రిటిష్ కార్మికోద్యమం అన్నివిధాలా తోడ్పడాలి" అని విజ్ఞప్తి చేశాడు.

మలయా ప్రభుత్వంపై ఖండన

మలయా ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాసభ నిన్న నొక తీర్మానంచేసింది. లోగడ జపాను పాసిస్టులను ప్రతిఘటించి గెరిల్లా పోరాటం సాగించిన స్వాతంత్ర్యయోధులను మలయాలోని బ్రిటిష్‌అధికారులు దారుణంగా హింసిస్తున్నారు. ఇది చాలా అవమానకరమని పై తీర్మానం ఖండించింది. "అఖిల మలయా ప్రీడ్ యూనియన్ ఫెడరేషన్"ను గుర్తించ నిరాకరించినందుకు కూడా ఈ తీర్మానం మలయా ప్రభుత్వాన్ని ఖండించింది. ప్రజాతంత్ర పద్ధతులపై ఎన్నుకోబడిన శాసనసభను ఏర్పరచి మలయాను కొత్త రాజ్యాంగాన్ని నిర్మించాలని కోరింది.

నైజాం రైల్వే కార్మికుల సమ్మె

హైదరాబాద్, మార్చి 1

లాలగుడలో నైజాం స్టేట్ రైల్వే షాపులోని 8 వేలమంది కార్మికులు నేడు సమ్మె ప్రారంభించారు. కార్మికులకు యిచ్చే రేషను సప్లయులు తగ్గించివేసినందుకై ఈ సమ్మె ప్రారంభమైంది.

ఈవిషయం రైల్వే అధికారులతో సంప్రతించి పరిష్కరిస్తామని స్థానికాధికారులు హామీ యివ్వడంచేత సమ్మె ప్రారంభమైన 6 గంటలకు ముగిసింది.

(మొదటి పేజీ తరువాయి)

'కమ్యూనిస్టు ప్రమాదం' పోలేదు

చర్చలకు సమాధానం ఇస్తూ ప్రధానిఇట్లా చెప్పారు:

"కమ్యూనిస్టుపార్టీ ప్రధాన నాయకులు అదృశ్యం కావడంచేత ప్రస్తుతం కొంతవరకు శాంతి పరిస్థితులు ఏర్పడ్డాయి. కాని, వారిని పోలీసు లింతవరకు పట్టుకోలేకపోయారు. అందుచేత ప్రమాదం పోలేదు. బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలి."

ఈ విషయంలో 'తొందరపడడం మర్యాదగా లేదని' పోకర్ అభ్యంతరం చెప్పాడు.

ఒక తేదీలోపున బిల్లు రెండు శాసనసభలలోనూ ప్యాసయితీరాలి. గనక అభ్యంతరం చెప్పవద్దని ప్రధాని కోరారు.

ఈ క్రింది సభ్యులు గల సెలక్టు కమిటీకి బిల్లును పెట్టాలనే తీర్మానం అంగీకరించబడింది.

ప్రధాని ప్రకాశం (అధ్యక్షులు), [illegible] వర్దుటాన్ (యూరపియన్), హా. స్పెన్ సాహెబ్, పోకర్‌సాహెబ్(లీగ్), కె. రామయ్యం, టి. విశ్వనాథం, బి. మల్లికార్జునరావు, వి. బి. మునిస్వామిపిళ్ళె, ఎ. వేదరత్నంపిళ్ళె, పి. గోవిందమీనన్, బి. వెంకటాచలంపిళ్ళె, ఎన్. ఎమ్. ఆర్. సుబ్బరామన్, కళా వెంకటరావు, పి. వెం[illegible] (కమ్యూనిస్టు).

సవరణ

మార్చి 8 వ తేదీ "ప్రజాశక్తి" పత్రిక 4 వ పేజీలో "ప్రధాని బడ్జెట్ ప్రసంగం"లో హాస్టల్ కళాశాలల భవన నిర్మాణానికి 75 వేల గ్రాంటు ఇవ్వదలచినందుకు బదులు 75 లక్షలని పొరపాటున పడింది. సవరణ [illegible] ప్రార్థన.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE